ప్రజాశక్తి
మంగళవారం 13 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

గంజాయి గుట్టలు!

- విశాఖ నుంచి జోరుగా దిగుమతి
- నెల రోజుల్లో 300 కిలోల సరుకు స్వాధీనం

పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న గంజాయి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో గంజాయి విక్రయాలు యథేచ్ఛగా సాగిపోతున్నాయి. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత అక్రమార్కులపై నిఘా పెరిగింది. గంజాయిని జిల్లాకు తెస్తున్న వారిని సకాలంలోనే గుర్తించి అరెస్టు చేస్తున్నారు. భారీగా సరుకు స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా రవాణా, విక్రయాలు ఆగడం లేదు. పలు ప్రాంతాల్లో నిందితులను పట్టుకుని నిల్వలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసు యంత్రాంగం వీటి మూలలను తెలుసుకుని శాశ్వతంగా నిర్మూలించే ప్రయత్నం చేయడం లేదు. ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయం టోల్‌గేటు వద్ద ఏకంగా 230 కిలోల గంజాయిని అధికారులు పట్టుకున్నారు. చేబ్రోలులోని ఒక ఇంటిలో 20 కిలోలు, తెనాలిలో 21 కిలోలు, పొన్నూరు, మంగళగిరి, పల్నాడు ప్రాంతాల్లో ఇటీవల కాలంలో భారీగా భారీగా గంజాయి నిల్వలు పట్టుకున్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా నర్సీపట్నం, పాడేరు, రంపచోడవరం తదితర ప్రాంతాల నుంచి భారీగా సరుకు జిల్లాకు దిగుమతి అవుతోంది. గుంటూరు మీదుగా తెలంగాణ, కర్నాటక సహా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఇటీవల జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో తెనాలి, చేబ్రోలు, గుంటూరు తదితర ప్రాంతాల్లో పట్టుకున్న నిందితుల్లో ఎక్కువ మంది కళాశాల విద్యార్థులే లక్ష్యంగా విక్రయాలు చేస్తున్నట్టు గుర్తించారు. విద్యార్థుల భవిష్యత్తుతో వీరు చెలగాటం అడుతున్నారని తెలిసినా కొన్నేళ్లుగా పాలకులు ఉదాశీనంగా వ్యవహరిస్తూ వచ్చారు. ప్రధానంగా నర్సీపట్నం, పాడేరు డివిజన్ల నుంచి తరచూ గంజాయి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతోంది. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో గంజాయి విశాఖ జిల్లా నుంచే మూలాలు దొరుకుతున్నాయి. కానీ పోలీసు ఉన్నతాధికారులు గంజాయి సాగు, రవాణా, విక్రయంపై నియంత్రణ చేయలేకపోతున్నారు. గంజాయిని ఎక్కడ సాగు చేస్తున్నారో తెలిసినా, రవాణా ఎక్కడ నుంచి జరుగుతోందో తెలిసినా పాలకులు, ఉన్నతాధికారులు కంటి తుడుపు చర్యలు తీసుకుంటున్నారన్న విమర్శలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విన్పిస్తున్నాయి.

గంజాయి రవాణ, విక్రయంపై మొక్కుబడి చర్యలు తప్ప కట్టుదిట్టమైన చర్యలు లేకపోవడం వల్ల యువత మత్తుకు బానిసలవుతున్నారు.

▶ 2లో

సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్ల మూసివేత

ఎగువ నుండి తగ్గిన వరద ప్రవాహం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం తగ్గడంతో సోమవారం నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేశారు. సోమవారం ఉదయం 18 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల మధ్యాహ్నానానికి వరద తగ్గుముఖం పట్టడంతో క్రమేపీ గేట్లను తగ్గించుకుంటు పూర్తిగా మూసివేశారు. సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా 8 రోజుల పాటు నీటి విడుదలను అధికారులు కొనసాగించారు. శ్రీశైలం జలాశయం నుండి 47,035 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి కొనసాగుతుంది. దీనితో నాగార్జున సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.80 అడుగుల వద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 308.4658 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,841 క్యూసెక్కులను, కుడి కాల్వద్వారా 6253 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 8545 క్యూసెక్కులను, ఎస్‌ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కులను, మొత్తంగా 47,035 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

పర్యాటకుల నిరాశ

డ్యామ్ అందాలను వీక్షించేందుకు నాగార్జునసాగర్‌కు సోమవారం వచ్చిన పర్యాటకులకు నిరాశే మిగిలింది.ఉదయం 18 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను వివిధ సామాజిక మధ్యమాల్లో చూసి సాగర్ వచ్చిన పర్యాటకులకు గేట్ల మూసివేతతో నిట్టూర్చారు.

నకిలీలతో నష్టపోయి ఏడాదైనా పరిహారం ఇవ్వకపోవడం దారుణం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నకిలీ మిర్చి విత్తనాల భారిన పడి నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఏపీ రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు డిమాండ్ చేశారు. అచ్చంపేట మండలం తాళ్లచెరువుకు చెందిన బాధిత రైతులతో కలిసి సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద నిరసనలో గోపాలరావు మాట్లాడుతూ రైతులకు న్యాయం చేయాలని ఇప్పటికే అనేకమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు వ్యవసాయ శాఖాధికారులకు విన్నవించినా రైతులకు న్యాయం జరగలేదన్నారు. గత ఖరీఫ్‌లో గ్రామానికి చెందిన 100 మందికి పైగా రైతులు 300 ఎకరాలకు పైగా యుఎస్-341 విత్తనాలు సాగు చేపట్టి లక్షల రూపాయల్లో నష్టపోయారని, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సైతం పరిశీలన చేసి విత్తనాలలో లోపాన్ని గుర్తించారని, అయినా రైతులకు న్యాయం చేయకపోవడం దారుణమని అన్నారు. ఇదే కంపెనీ విత్తనాలు గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలోని కొన్ని

▶ 2లో

పొన్నూరులో ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

సర్దుబాటు నిబంధనలు సవరించాలి

ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులు నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల పనిసర్దుబాటు నిబంధనలపై ఉపాధ్యాయుల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. సోమవారం నిర్వహించాల్సిన కౌన్సెలింగ్‌ను వాయిదా వేసింది. ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని అన్ని మండలాల్లో ఎంఇఒలకు వినతిపత్రాలు అందజేశారు. సర్దుబాటు నిబంధనలు సవరించి ప్రాథమిక విద్యను కాపాడాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ ఎం.కళాధర్ కోరారు. గత ప్రభుత్వం 3, 4, 5 తరగతుల్ని హైస్కూల్స్‌లో విలీనం చేయటం వల్ల ఇప్పుడు 1, 2 తరగతులకే పరిమితమైన ప్రాథమిక పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలు కూడా అదే విధంగా రూపొందించారని, అవి ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను మరింత నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని చెప్పారు. ప్రాథమిక పాఠశాలలు మూతపడితే భవిష్యత్‌లో హైస్కూల్ విద్యపైనా ఆ ప్రభావం పడుతుందని, కావున ప్రభుత్వం పిల్లలు తగ్గటానికి కారణాలు అన్వేషించి, సమస్యకు శాస్త్రీయ పరిష్కారాలు రూపొందించాలని కోరారు. హైస్కూల్స్‌కు సబ్జెక్టు టీచర్లను ఇవ్వటంతోపాటు, ప్రాథమిక

▶ 2లో

విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేయాలి

అదనపు పనులు చేయించొద్దని ఆర్‌డిఒకు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రామీణ ప్రాంతంలో రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా పని చేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకు (విఆర్‌ఎ)ల సమస్యలను సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు బందగీ సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేసి ఆర్‌డిఒ పి.సరోజినీకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బందగీ సాహెబ్ మాట్లాడుతూ నరసరావుపేట డివిజన్ పరిధిలో 23 అటెండర్ పోస్టులు, 11 నైట్ వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని ఏళ్ల తరబడి భర్తీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. విఆర్‌ఎలతో అదనపు పనులు చేయిస్తుండడంతో వారు పని భారంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 2005 సర్వీస్ రూల్స్ ప్రకారం నైట్‌వాచ్‌మెన్, అటెండర్‌గా విఆర్‌ఎలను ఉపయోగించకూడదని, విఆర్‌ఎలు పార్ట్ టైం ఉద్యోగులని గుర్తు చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను అనుభవం ప్రాతిపదికన విఆర్‌ఎలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిరి పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన విఆర్‌ఎలను విఆర్‌ఓలుగా ప్రమోషన్ కల్పించాలని, నామినీలుగా పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, కె.రోశయ్య, నాగేశ్వరరావు, జయరావు, రఫీ, అశ్విని, పిచ్చయ్య, సిలారు, సువార్తమ్మ, నాగప్రసాద్, ఎలేష పాల్గొన్నారు.

నారా లోకేష్ ను కలిసిన గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మంత్రి నారా లోకేష్‌ను పల్నాడు జిల్లా టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మంగళగిరిలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియా పరంగా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు లోకేష్‌కు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో తనపై జరిగిన రాజకీయ వేధింపులు గురించి లోకేష్ కు వివరించి భావోద్వేగానికి గురయ్యారు. నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి విస్తరణకు తాను చేస్తున్న కృషిని అడ్డుకునేందుకు వైసిపి నాయకులు అనేక కుట్రలు పన్నారని, ఒక సందర్భంలో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. ఆ సమయంలో ఫోన్ లో పరామర్శించిన విషయాన్ని లోకేష్ కు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీలో సముచిత స్థానం కల్పి స్తామని లోకేశ్ భరోసా ఇచ్చారని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పంట నమోదుపై పర్యవేక్షణ

ప్రజాశక్తి- క్రోసూరు

బయ్యవరం లో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ పంట యాప్ ద్వారా జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ పంట యాప్ ద్వారా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు నమోదు చేయవలసి ఉంటుంది. ఈ-పంట ద్వారా రైతులు వేసిన పంటలు నమోదు కాకపోతే ప్రభుత్వం ద్వారా రైతులకు అందించే వివిధ సంక్షేమ పథకాలు అనగా ఇన్ పుట్ సబ్సిడీ, పంటల భీమా పథకం, కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను అమ్ముకోవటం, ఇతర ప్రభుత్వ రాయితీలు రైతులకు వర్తించవని కనుక, రైతులు తప్పకుండా ఈ- పంట నమోదు పట్ల అవగాహన కలిగి ఉండి, గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని,గ్రామరెవెన్యూ అధికారి గారిని కలిసి తమ యొక్క పంటలను ఈ పంట ద్వారా నమోదు చేయించుకోవడం కోసం సంప్రదించాలని తెలిపారు. అలాగే కౌలు రైతులు కూడా తాము వేసిన పంట నమోదు కొరకు సాగుదారు హక్కు పత్రం కార్డును రైతు భరోసా రైతు సేవా కేంద్ర సిబ్బందిని గాని, గ్రామ రెవెన్యూ అధికారి వారిని గాని సంప్రదించి పొందవలెను. కార్డు కలిగిన కౌలు రైతులను వారి యొక్క పేర ఈ- పంట నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని మరియు సొంత రైతులకు కలిగే ప్రయోజనాలు అన్ని కౌలు రైతులకు కూడా వర్తిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది అయిన కే . గ్రేస్ ప్రసన్న, రెవెన్యూ అధికారి ఎన్. కృష్ణారావు పాల్గొన్నారు.

గాయపడిన కార్యకర్తలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం గరికపాడు పంచాయతీ లో రోడ్ ఆక్సిడెంట్ జరిగి గాయాలపాలైన షేక్ జాన్ పీరా ను , జనసైనికుడు నవీన్‌ను జనసేన నాయుకులు సూదా సాంబశివరావు పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసు కొని జాన్ పీరాకు పది వేల రూపాయలు, నవీన్ కు పదిహేను వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. పార్టీ కార్యకర్తలకు, పేద ప్రజలకు తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ శాఖమూరి శ్రీనివాస్ , జనసేన గ్రామ పార్టీ నాయకులు మీరయ్య, సత్యనారాయణ, సాంబశివ పాల్గొన్నారు.

పంచాయతీ చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని సర్పంచులకు, పంచాయతీ సెక్రటరీలకు పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన ఉండాలని ఎంపీడీవో మల్లేశ్వరి కోరారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారికి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధి చట్టాలు తదితర అశాలపై అవగాహన ఉండాలని కోరారు. ఈవోపీఆర్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచులకు, సెక్రటరీలకు అవగాహన కల్పించారు.

పెదకూరపాడులో శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ మల్లేశ్వరి

ప్రజాశక్తి- క్రోసూరు

గ్రామాల్లో పారిశుద్యాన్ని మెరుగుపరిచి, అంటు రోగాల నివారణతో పాటు ఘనవ్యర్థ నిర్వహణపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు పరిపాలన అధికారి స్వరూపరాణి , ఈవోపీ ఆర్డీ వెంకయ్య, ఎంపిపి పెరుమాళ్లపల్లి కోటయ్య, తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాభివృద్ధిలో ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఏ విధంగా చేయాలి, ముఖ్యంగా అభివృద్ధి ప్రణాళిక, వీధి దీపాల నిర్వాహణ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై సోమవారం నుంచి 14వ తేదీ వరకు కార్యాలయ ఆవరణలో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 2024-25కు పునరుద్ధరించబడిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ వార్షిక కార్యాచ రణ ప్రణాళికను ఆమోదించిన నేపథ్యంలో ఈ శిక్షణకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశించారని పేర్కొన్నారు. పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణతో ఆదాయం పెంపు, ప చాయతీ ఆవిధులు, బాధ్యతలు మొదలైన అంశాలపై శిక్షణ పొందిన రీసోర్స్ పర్సన్లు వారికి వివరించ నున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి హాజరయ్యేలా కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 వరకు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. సమావే శంలో ఈఓపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులు జానూ, క్రోసూరు కార్యదర్శి ఆదినారాయణ, 88 తాళ్లూరు పీవీ రమేష్, అందుకూరు రత్న రాజు, విప్పర్ల జే ప్రకాష్, గరిక పాడు చందు నాగ శేషగిరి, క్రోసూరు దొడ్లేరు సర్పంచులు మల్ల చందమామ, ముక్కు అంజలి పాల్గొన్నారు.

పంచాయతి నిధులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

గ్రామ పంచాయితీ పరిపాలనపై గ్రామ సర్పంచులు, కార్యదర్శులకు సమగ్రమైన అవగాహన ఉండాలని రాష్ట్ర పరిశీలకులు మోహన్‌రావు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిధిలోని సర్పంచులు, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ ఇతర సిబ్బందికి గ్రామ అభివృద్ధి ప్రణాళికపై మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ఎంపిడిఓ కె సరోజినిదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు మోహన్‌రావు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఒక ప్రణాళికను రూపొందించుకోని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం పంచాయితీలకు వచ్చే నిధులను దుర్వినియోగం కాకుండా, సద్వినియోగం

చేసుకోవాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగు కాలువల పారుదుల, ఇంటింటికి కుళాయిల ద్వారా నీరు అందించటం, రహదారులను పరిశుభ్రంగా ఉంచటం లాంటి పనులను చేవట్టాలన్నారు. ప్రజారోగ్యం కాపాడేందుకు అవసరమైన కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో జూనియర్ డాక్టర్ల నిరసన

నేటి నుంచి సాధారణ విధులకు దూరం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనకు నిరసనగా గుంటూరులో జూనియర్ వైద్యులు సోమవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక మెడికల్ కళాశాల నుంచి ఆస్పత్రి ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. వైద్యులకు రక్షణ కల్పించాలని, విధుల్లో ప్రత్యేక వసతులు ఇవ్వాలని, దాడులను నియంత్రించేందుకు నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలని జూనియర్ వైద్యులు నినాదాలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోజరిగిన ఘటనపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనకు నిరసనగా మంగళవారంనుంచి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలు మినహా మిగతా సేవలన్నింటిని బహిష్కరిస్తున్నట్టు వైద్యులు ప్రకటించారు.

ప్రత్తిపాడు ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో ఛైర్మన్ కళాధర్, ఇతర నాయకులు

సర్దుబాటు నిబంధనలు సవరించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలను బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కౌన్సిలింగ్‌ను బహిష్కరించిన ఉపాధ్యాయులు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎంఆర్‌సి ఎదుట నిరసన తెలిపారు. ఎంఇఒలు ప్రసాద్, కె.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రాలు ఇచ్చారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాన్‌బాషా మాట్లాడుతూ జీవో 117ను తక్షణమే రద్దు చేయాలన్నారు. మండలంలో మిగులు ఉపాధ్యాయులను మండల పరిధిలోనే సర్దుబాటు చేయాలని కోరారు. ఎంఇఒ శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ కౌన్సిలింగ్ నిర్వహణపై అభ్యంతరాలుంటే ఈనెల 15లోగా తెలపాలన్నారు. నాయకులక ఖుద్దూస్, పివి.శ్రీనివాసరావు, హనుమంత ప్రసాద్, వెంకయ్య, భాస్కరరావు పాల్గొన్నారు.

'బుద్ధి మారకుంటే ఎలా జగన్ ?'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఒకప్పుడు చేతుల్లో అధికారం ఉంది కదా అని ప్రతిపక్షమే లేకుండా చేద్దా మని విర్రవీగిన వైసిపిని, ప్రజలు నేడు అదే ప్రతిపక్ష నేత హెూదా కోసం అడుక్కునే దుస్థితికి పడేసిన మాజీ సీఎం జగన్‌రెడ్డి కి బుద్ధిమారకుంటే ఎలాని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. సోషల్ మీడియాలో ఫేక్‌పోస్టులు తప్ప వాస్తవంలోకి రాకపోతే ఎలాని ప్రశ్నించారు. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో సోమవారం ఆయన మాట్లాడారు.

నకిలీలతో నష్టపోయి

ఏడాదైనా పరిహారం ఇవ్వకపోవడం దారుణం

గ్రామాల రైతులు సాగు చేపట్టి నష్టపోతే ఒక్కో విత్తన ప్యాకెట్‌కు రూ.2 వేలు చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించారని, అది ఏమాత్రమూ సరిపోదని, ఎకరానికి రూ.లక్ష చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన వ్యవసాయ శాఖ ఎడిఎ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ నష్ట పరిహారానికి సంబంధించి ప్రతిపాదనలను విత్తన కంపెనీకి ఇప్పటికే పంపించామని, త్వరితగతిన రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో బాధిత రైతులు టి.విజయ సుధాకర్‌రెడ్డి, టి.కిషోర్‌రెడ్డి, షేక్ సైదావలి, వి.నాగ రాజు, కె.ముసలయ్య, బి.వీరయ్య, బి.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గంజాయి గుట్టలు!

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలల వసతి గృహాల విద్యార్థులకు కూడా విక్రయదారుల వల విసురుతున్నారు. వీరిని గుర్తించి కళాశాల విద్యార్థులు ఈ మత్తుకు బానిస కాకుండా చూడాల్సిన యంత్రాంగం మొక్కుబడి చర్యలతో చేతులు దులుపుకొంటుందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి కిలోల లెక్కన గంజాయి నిల్వలు తెచ్చి జిల్లాలో గ్రాముల లెక్కల విక్రయించే వ్యక్తులు పెరిగిపోయారు. గతంలో ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో విక్రయించే వారు. ఇప్పుడు పట్టణాలు, నగర నడిబొడ్డున విక్రయించే వారి సంఖ్య పెరుగుతోంది. కిలో రూ.2 వేల నుంచి రూ.3 వేలకు తెచ్చి 10 గ్రాములు రూ.100కు విక్రయిస్తున్న ముఠాలు పెరిగాయి. గంజాయి పండించే వారిని, నిల్వ చేసి ఇతర జిల్లాల వారికి విక్రయించే వారిని నియంత్రిస్తున్నా, భారీ మొత్తంలో నిల్వలు పట్టుకున్నా ఇంకా గుట్టలుగా సరుకు వస్తుండటంతో నియంత్రణ ఎప్పటికి సాధ్యమనేది ప్రశ్నార్థకంగా మారింది.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

ప్రజాశక్తి - రెంటచింతల

మాచర్ల నుండి గుంటూరు వెళ్తున్న ఆర్‌టిసి అద్దె బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాల్వాయి జంక్షన్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఆంజనేయులు వివరాల మేరకు.. రెంటచింతల మండలంలోని మంచికల్లు గ్రామానికి చెందిన దేరంగుల రమేష్ (32) ద్విచక్ర వాహనంపై పాల్వాయి గ్రామంలో బంధువుల ఇంటికి వస్తుండగా ఆర్‌టిసి బస్సు బలంగా ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో బస్సు డ్రైవర్ పరారయ్యాడు. ఈయన తాపీ మేస్త్రిగా పని చేసేవాడు. ఈయనకు భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు సంతానం ఉన్నారు. వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాస్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని సంఘటనా స్థలంలోనే వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు.. అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామం వద్ద సోమవారం తెల్లవారుజామున కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రభుదాసు(35) నరసరావుపేట వైపు నుండి గ్రామానికి వెళుతున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొంపిచర్ల పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

రోడ్డుపై నడిచివెళ్తున్న వృద్ధురాలిని గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఆమె ఒక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. రూరల్ గ్రామం సంగం జాగర్లమూడి కి చెందిన రావిశెట్టి లక్ష్మమ్మ(80) రోడ్డుపై నడిచి వెళ్తుండగా గుర్తు తెలియనివాహనం ఢీని వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి - తుళ్లూరు

మందడం జెడ్పి హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై గుడ్ షెపర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ సిస్టర్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్‌షెపర్డ్ కాన్వెంట్ ప్రతినిధులు జె.ఇశ్రాయేలు, అత్తోట పోతురాజు, బి విజయలక్ష్మి మాట్లాడారు. విద్యార్థులు చదువుపై దృష్టిసారించి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఉద్బోధించారు. ఫోన్ల వినియోగం పెరగడంతో సైబర్ నేరాలు పెరిగాయన్నారు. సైబర్ మోసాలపై 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.ఝాన్సీరాణి, ఎస్.చిరంజీవి, ఎన్.నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత-నలుగురు ముద్దాయిలు అరెస్టు

ప్రజాశక్తి - పొన్నూరు

గంజాయి కలిగి ఉన్న నలుగురిని పొన్నూరు అర్బన్ సిఐ ఇ.భాస్కర్ తమ సిబ్బందితో దాడులు సోమవారం పట్టుకున్నారు. వారి నుండి కేజీన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉప్పు కార్తీక్, ఇర్ల చైతన్య, దేవరకొండ రాజ్ కుమార్, షేక్ ఇషాక్ లు సదరు గంజాయిని వాటాలు వేసుకుంటుంగా పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. వారి నుండి వెయ్యి గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఎంటిఎంసి అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగర పాలకసంస్థ (ఎంటిఎంసి) కార్యాలయంలో నగర అభివద్ధి కార్యాక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

యంటీయంసీ కార్యాలయ పరిధిలో జరుతున్న అభివద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాధ్ లకు మునిసిపల్ కమిషనర్ షేక్.అలీం బాష పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. మంగళగిరి పరిధిలో 11 విలీన గ్రామాలు, తాడేపల్లి పరిధిలో పది విలీన గ్రామాలు ఉన్నాయని తెలిపారు. పట్టణంలోని ప్రజలకు అందిస్తున్న నీటి సరఫరా వివరాలను తెలిపారు. అమత్ 2.0 పథకం క్రింద నీటి సరఫరా చేయాల్సిన ప్రాంతాల వివరాల గురించి వివరిస్తూ దీనికి సంబంధించి డీపీఆర్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి పరిధిలోని మూడు అన్న క్యాంటీన్ల రేస్టోరేషన్‌పై, పెదవడ్లపూడిలో ఒకటి, ఉండవల్లిలో రెండు కొత్త అన్న క్యాంటీన్లు మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే వీధుల్లో పశు సంచారం లేకుండా నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ఆగస్టు 1 వ తేది నుండి నవంబర్ 10 వ తేది వరకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను మునిసిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగింది. కార్యక్రమంలో డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డి రాజబాబు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, నగరపాలక సంస్థ ఎస్.ఈ నాగమల్లేశ్వర రావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో తెనాలి విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆగస్ట్ 9, 10 తేదీల్లో చిత్తూరు వికోటలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ షటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ ఎస్‌సి విద్యార్థులు పాల్గున్నారు. బాలుర విభాగంలో షేక్ హనీఫ్, రెడ్రౌతు మనిహర్ష, బాలికల విభాగంలో పెనుమూడి బ్యూల, మునిపల్లి వర్షిత ప్రియలకు పార్టిసిపేషన్ సెర్టిఫికేట్ అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి షేక్ మౌలాభి తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	40,878
మిర్చి ఎగుమతి	35,198
మిర్చి నిల్వ	21,248

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 16,500
నెం.5	8,000 - 11,000
273	9,500 - 10,000
341	8,500 - 15,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 18,700
బడిగి	9,000 - 14,500
దేవనూరు డీలక్స్	11,500- 14,200
తాలుకాయలు	4,500 - 11,500
ఎసి	
334	9,500 -15,000
273	11,000 - 11,000
341	12,000 - 12,500
4884	9,500 - 14,000
తేజ	8,500 - 18,500
బడిగి	9,500 - 14,000
దేవనూరు డీలక్స్	8,800- 18,500
తాలుకాయలు	5,000 - 10,000

దస్తావేజు పోయినది

గుంటూరుజిల్లా, పెదకూరపాడు మండలం, ముసాపురం గ్రామం, డోరు నెం.10-234 రు, వాస్తవ్యులున్నూ, ప్రస్తుతం గుంటూరు సిటీ, అరండల్‌పేట, 5/3వ లైను, చుక్కపల్లి టవర్స్, ప్లాట్ నెం. ఎస్‌ఎఫ్-3 పెరికల పద్మావతి, భర్త : పెరికల అంజయ్య గారి పేర ది. 11-11-2014వ తేదీన శ్రీయుత నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన 1వ పుస్తకం, దస్తావేజు నెంబరు : 10589/2014 రు, ది. 19-5-2024వ తేదీన నకలు కోసం అప్లయ్ చేయటానికి నల్లపాడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు సమీపంలో జిరాక్స్ కోసం వెళ్లినప్పుడు పోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినచో పై అడ్రస్‌కు తెలుపగలరు.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, తెనాలి
O.S. No. 427/2020 E.P. 59/2023

బిట్వీన్ :
పసుపులేటి నాగలక్ష్మి .... డిక్రీ హోల్డర్
మరియు
కాశిరాజు వెంకటేశ్వరరాజు .... జడ్జిమెంట్ డెటార్

పై నెంబరు ఇ.పి. 59/2023రు జడ్జిమెంట్ డెటార్ తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను ది. 29-8-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టు నందు బహిరంగ వేలము వేయబడును. కావున అవుత్సాహిక పాటదారులు వేలం పాటలో పాల్గొన వలసినదిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు :-

ITEM NO. 1: Guntur District, Tenali Sub Registrar, Tenali Mandal, Kattevaram Village, Kattevaram Gram Panchayat limits, in D.No.108/7 B an extent of Ac.12-03 cents and in D.No.108/1 B an ex tent of Ac.0-16 cents, out of which an extent of Ac.0-75 cents equal to 0-303 Hectors of Seri wet land Bounded by:
East :Land of J.Dr Kaasiraaju Venkateswara Raaju,
South: Land of Nalluri Vanajakshamma,
West: Lands of Kaasiraaju Sambasiva Raaju, North : Four Links width Bode Kaluva (canal)

Within these boundaries an extent of Ac. 0-75 cents equal to 0-303 Hectors of Seri wet land with all easementary rights of passage, irrigation and drainage water facilities etc.

Item No.1 : Amin Value Rs : 30,00,000
D.H.R VALUE RS.4,00,000-00

ITEM NO.2: Guntur District, Tenali Sub Registrar, Tenali Mandal, Kattevaram Village, Kattevaram Gram Panchayat limits, in D.No.49/1 an extent of Ac.0-36 cents of land Pura.

ITEM NO.3: Guntur District, Tenali Sub Registrar, Tenali Mandal, Kattevaram Village, Kattevaram Gram Panchayat limits, in D.No.49/6 an extent of Ac.0-36 cents of land Pura.

ITEM NO. 4: Guntur District, Tenali Sub Registrar, Tenali Mandal, Katteyaram Village, Kattevaram Gram Panchayat limits, in D.No.70/2, out of Ac.1-20 cents, an extent of Ac.0-05 cents of Seri wet land Bounded by:
East:Bode Kaluva, South:Land of Others, West:Bode Kaluva, North:Curcar Donka, Again East: Land in D.No.49/1, Again North: Land in D.No.49/1
Within these boundaries an extent of Ac. 0-05 cents of Seri wet land with all easementary rights of passage, irrigation and drainage water fecilities etc.
Item No. 2, 3,4 Amin Valve Rs. 35,00,000/- D. Hr valve Rs. 4,00,000

వేలం తేది : 29-8-2024
ఫరదర్ హియరింగ్ : 09-09-2024

ఎస్.బి.శివ,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్.

వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, తెనాలి.
ఇ.పి. నెం. 182/2023 ఓ.యస్. నెం. 615/2022

బిట్వీన్ :
యద్దనపూడి శివశంకరరావు ... డిక్రీ హోల్డర్
ఎదిరి
1) నర్రా కోటేశ్వరి
2) నర్రా కేశవర్ధన్
3) నర్రా జయప్రకాష్ .... జడ్జిమెంట్ డెట్టార్సు

పై నెంబరు అమలు పిటీషనులో డిక్రీహోల్డరు తన డిక్రీ బాకీ వసూలుకై జెడిఆర్స్ స్వాధీనంలో వున్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 29-8-2024వ తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టువారి యెదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

schedule

Item No.1 Guntur Dist. Kolluru Sub Dist. Vemuru Mandal, Vemuru Gram panchayat area, Vemuru Village,
D.No. 250/1 - Ac 0-76 cents
D.No. 251/1 - Ac. 1-08 Cents
Total Ac. 1-84 Cents in single plot in which near Door No. 2-53/1 - Boundaries for vacant residential site :

ItemNo.1 :
East : Item no.2, below to some extent Vemuri Madhavi Latha Property to some extent.
South : 18 Feet width Road,
West : Koganti Venkatarao Property
North : Gummadi Sankara Rao Property.
Within these boundaries 174-4 Sq. Yards or 145-94 Sq. meters of Vacant Site.

Item No.2 : Guntur Dist, Kolluru Sub Dist. Vemuru Gram Panchat area, Vemuru Village, D.No. 250/1 - Ac 0-76 cents
D.No. 251/1 - Ac. 1-08 Cents
Total Ac. 1-84 Cents in single plot in which near Door No. 2-53/1 - Boundaries for Item No.2.
East : 30 Feet width Road
South : Vemuri Madhavilatha remaining Property
West : Gummadi Sankara Rao Property
North :Vemuri Madhavi Latha Property
with in these boundaries 15-75 Sq. yards or 13-17 Sq. meters site total of Items 1 and 2 is 190-16 Sq. yards with all easementery rights etc.

డి.హెచ్.ఆర్. విలువ : రూ.12,00,000/-
అమీనా విలువ : రూ.25,00,000/-
వేలం తేది : 29-8-2024
ఫరదర్ హియరింగ్ తేది : 9-9-2024

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం

ఇట్లు
తాడిబోయిన శ్రీనివాసరావు,
డిహెచ్‌ఆర్ తరఫు న్యాయవాది, తెనాలి.
సెల్ నెం. :98483 63744.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
AS. 217/2024

Between:
పోపూరి సుబ్బారావు.. ..అప్పిలెంట్
V/S
తుములూరి దుర్గ.. మరియు ఇతరులు..రెస్పాండెంట్స్.
To,
R1) తుములూరి దుర్గ w/o కోటేశ్వరరావు, ప్లాట్ నెం.25, బృందావన్ కాలనీ సంగారెడ్డి మెదక్ జిల్లా.
R4) సయ్యద్ జిలాని సన్ ఆఫ్ మెహబూబ్ డి నెంబర్ 7-6/1-268/32, శాంతినగర్ బొంగరాల బీడు అరండల్ పేట గుంటూరు.

పై నెం. అప్పీలు దావాలో మీకు ఎన్నిసార్లు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం అప్పీలు నోటీసులు పంపించినను మీకు ఈ అప్పీలు వ్యవహారం తెలిసి కూడా సదరు అప్పీలు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున సదరుపై కోర్టు వారి ఎదుట ది. 30-08-2024 వ తేదిన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని మీ ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేని యెడల ఈ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా ది.30/08/ 2024

ఇట్లు.
నల్లపాటి లక్ష్మీనారాయణ,
అడ్వకేట్ ఫర్ అప్పిలెంట్, నరసరావుపేట.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
IA. 80/2024 AS. 217/2024

Between:
పోపూరి సుబ్బారావు.. ... పిటిషనర్/అప్పిలెంట్
V/S
షేక్ షబ్బీర్.. మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్.
To,
R2) సయ్యద్ జిలాని S/o మహబూబ్, D.No: 7-6/1-268/32, శాంతినగర్, బొంగరాల బీడు, అరండల్ పేట, గుంటూరు.

పై నెం. I.A లో మీకు ఎన్నిసార్లు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం I.A నోటీసులు పంపించినను మీకు ఈ I.A వ్యవహారం తెలిసి కూడా సదరు I.A నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున సదరుపై కోర్టు వారి ఎదుట ది. 30-08-2024 వ తేదిన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని మీ ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేని యెడల ఈ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా ది.30/08/ 2024

ఇట్లు.
నల్లపాటి లక్ష్మీనారాయణ,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్ / అప్పిలెంట్, నరసరావుపేట.

IN THE COURT OF PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)
IA. 81/2024 AS. 217/2024

Between:
పోపూరి సుబ్బారావు.. పిటిషనర్/అప్పిలెంట్
V/S
షేక్ షబ్బీర్.. మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్.
To,
R2) సయ్యద్ జిలాని S/o మహబూబ్, D.No: 7-6/1-268/32, శాంతినగర్, బొంగరాల బీడు, అరండల్ పేట, గుంటూరు.

పై నెం. I.Aలో మీకు ఎన్నిసార్లు కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం I.A నోటీసులు పంపించినను మీకు ఈ I.A వ్యవహారం తెలిసికూడా సదరు I.A నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున సదరుపై కోర్టు వారి ఎదుట ది.30-08-2024 వ తేదిన ఉదయం 10:30 ని.లకు మీరు స్వయంగా గాని మీ ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుసుకొనగలరు. లేని యెడల ఈ పరోక్ష మందు తీర్మానించబడును.

వాయిదా ది.30/08/ 2024

ఇట్లు.
నల్లపాటి లక్ష్మీనారాయణ,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్ / అప్పిలెంట్, నరసరావుపేట.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు : సత్తెనపల్లి
ఓ.యస్. నెం. 626/2022

బిట్వీన్ :
రావూరి వేలాద్రి ....వాది
మరియు
సోమేపల్లి నరసింహారావు .... ప్రతివాది
టు :
సోమేపల్లి నరసింహారావు, తండ్రి పున్నయ్య, నివాసం: డోర్ నెం. 15-10-11, వడ్డవల్లి, సత్తెనపల్లి టౌన్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరుగల దావాలో వాది మీపై ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం దావా దాఖలు చేయగా మీకు కోర్టుద్వారాను, పోస్టు ద్వారాను సమన్లు పంపియున్నను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 14-8-2024న వాయిదా వేసియున్నారు. ఆ రోజున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగా యిందుమూలంగా తెలియ జేయడమైనది. లేనిచో మీపై పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 14-8-2024
సత్తెనపల్లి.

ఇట్లు
పి.వి.నరసింహశాస్త్రి,
అడ్వకేట్, సత్తెనపల్లి.

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఎంఎం రెడ్డి విద్యార్థుల ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : దేశాభివృద్ధి, సమ సమాజ స్థాపనలో యువత పాత్ర కీలకమని, అటువంటి యువత నేటి ప్రస్తుత ఆధునిక యుగంలో మాధకద్రవ్యాల వినియోగం బారినపడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఎంఎం రెడ్డి మెమోరియల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్ ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలు వినియోగం వల్ల కలిగే అనర్థాలను తద్వారా దేశాభివృద్ధికి కలిగే నష్టాలను వివరిస్తూ నరసరావుపేట మండలంలోని పెట్లూరువారిపాలెం సమీపంలో గల ఎంఎం రెడ్డి కాలేజీలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచిస్తూ కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత సామర్థ్యంపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని చెప్పారు. కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీసురేఖ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, నిజాయితీగా వ్యవహరిస్తూ నూతన ఆవిష్కరణలతో పుట్టిపెరిగిన ప్రాంతానికి, తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం నిర్వహణ పట్ల సిబ్బందికి కళాశాలల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.

హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-చిలకలూరిపేట : మండల పరిధిలోని మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో మూడ్రోజులపాటు నిర్వహించే రీజినల్ హ్యాండ్‌బాల్ మీట్-2024ను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం ప్రారంభించారు. నవోదయ విద్యాలయ సమితి జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ క్రీడా జ్యోతి ప్రజ్వలన అనంతరం విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆతిథ్యం విషయంలో లోటు లేకుండా చూసుకోవాలని, పోటీలు ముగించే వరకూ జాగ్రత్తగా ఉండాలని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ నరసింహారావును కలెక్టర్ ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక కేరళ, కరైకల్, మాహే, పుదుచ్చేరి, యానాం ప్రాంతాల నవోదయ విద్యాలయాలకు చెందిన 500 మంది పాల్గొంటున్నారు.

విద్యార్థులకు నేడు దేశభక్తి గీతాల పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణ సమీపంలోని లింగంగుంట్ల శంకరభారతిపురం జెడ్‌పి పాఠశాలలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించనున్నట్లు బాలోత్సవం కమిటీ కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జూనియర్స్ (6, 7, 8 తరగతులు), సీనియర్స్ (9, 10 తరగతులు) విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. దేశభక్తి గీతాలు పోటీల్లో గ్రూప్, సోలోగా పోటీలు ఉంటాయని, గ్రూపులో కనీసం నలుగురు విద్యార్థులు ఉండాలని, పాట 4 నిమిషాలు మించకూడదని వివరించారు. ఒక పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని, వ్యక్తిగత విభాగంలో ప్రతి పాఠశాల నుండి ఇద్దరే పాల్గొనడానికి వీలుంటుందని తెలిపారు. ప్రతి విభాగంలో మొదటి 5 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందిస్తామని, పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికీ ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థుల వివరాలను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, స్కూల్ డైరెక్టర్స్ సూచన మేరకు ఇప్పటికే విద్యార్థుల పేర్లను నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9703050369 ఫోన్ నందు సంప్రదించాలని సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవాల జయప్రదానికి సమన్వయంతో పని

అధికారులకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 15న పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులోగల డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న స్వాతంత్రదినోత్సవాల జయప్రదానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్లపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. వేడుకలు ఘనంగా నిర్వహించాలని, అందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రాంగణంలో పారిశుధ్య పనులు చేపట్టాలని వేడుకల రోజు ప్రతి ఒక్కరికి తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్‌సి.సి విభాగాలు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణ తదితర ఏర్పాట్లపై దృష్టి సారించాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. 16 నుండి సెప్టెంబరు 30వ తేది వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సుల నిర్వహణ షెడ్యూల్‌ను రూపొందించడంతో పాటు సదస్సులకు రికార్డులు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్నీ శాఖల అధికారులు రాబోయే 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రతినెలా 4వ శనివారం ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీల కోసం ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన తిరంగా కాన్వాస్ మీద జలశక్తి అభియాన్ నోడల్ ఆఫీసర్-జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సాల్మన్ ఆరోక్యరాజ్, పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్, డిఆర్ఓ వినాయకం జై హింద్ అని రాసి తమ మద్దతు తెలిపారు. అందరి ఇళ్ల మీద జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని జిల్లా అధికారులు పిలుపునిచ్చారు.

జైహింద్ అని రాస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

డొంకరోడ్డు మరమ్మతులను అడ్డుకుంటున్న బ్రహ్మానాయుడు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 84 అర్జీలు వచ్చాయి వీటిని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తోపాటు జెసి సూరజ్, డిఆర్ఓ వినాయకం స్వీకరించారు.

జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్‌ల వల్ల రూ.4.70 లక్షల నష్టం

నరసరావుపేట జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్.ఆర్.కె ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్ టి.వెంకట్రావు తీరుతో రూ.4.70 లక్షలు నష్టపోయాయనని, నరసరావుపేట కెబిఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు ఈదా గురవారెడ్డి ఫిర్యాదు చేశారు. గుంటూరు ముత్యాలరెడ్డి నగర్‌లో 2014లో కుమార్తె కొనుగోలు చేసిన 8 సెంట్ల స్థలాన్ని 2022లో నంద్యాల మల్లికకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని, దీనిపై తాను న్యాయ పోరాటం చేసి సాధించుకోవడానికి రూ.4.70 లక్షలు నష్టపోయానని చెప్పారు. తాను న్యాయ పోరాటం చేస్తుండగా సబ్ రిజిస్ట్రార్ టి.వెంకట్రావు బెదిరించారని, తనకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ స్థలం కబ్జాపై ఫిర్యాదు

నాదెండ్ల మండలం గణపవరంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆనుకొని ఉన్న 30 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి భవన నిర్మాణం చేపట్టారని, దీనివల్ల విద్యార్థులు క్రీడా ప్రాంగణంలో ఆడుకోలేకపోతున్నారని సామాజిక కార్యకర్త ఆవులు సాంబశివరావు ఫిర్యాదు చేశారు.

వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయడం లేదు

తరతరాల నుండి అనుభవిస్తున్న 2.12 ఎకరాలపై కన్నేసిన సమీప బంధువులు కంచేటి రామకృష్ణారావు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించారని, దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి తిరిగి పొలాన్ని దక్కించుకున్నా తహశీల్దార్ వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని కోసూరు మండలం పీసపాడుకు చెందిన కంచేటి వెంకట నరసయ్య ఫిర్యాదు చేశారు.

అప్పు చెల్లించినా ఇంటి పత్రాలు ఇవ్వడం లేదు

నరసరావుపేటకు చెందిన షేక్ ఖాసీంబీ వద్ద ఇంటి పత్రాలు తనఖా పెట్టి రూ.5.50 లక్షల అప్పు తీసుకున్నానని, తిరిగి రూ 8.20 లక్షలు చెల్లించినా ఆమె ఇంటి పత్రాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని నరసరావుపేట మండలం రావిపాడుకు చెందిన అంధురాలు బందెల మరియకుమారి ఫిర్యాదు చేశారు.

మద్యానికి డబ్బు కోసం ఫారెస్ట్ గార్డు వేధింపులు

మద్యానికి బనిసైన ఫారెస్ట్ గార్డ్ రామకృష్ణ వేధింపులు భరించలేకపోతున్నామని, తమ గుడిసెల వద్దకు వచ్చి మద్యానికి డబ్బులివ్వకుంటే విద్యుత్ మీటర్ ఫీజులు పీకటం, ఇల్లు ధ్వంసం చేయడం, రేకులు పగలగొట్టడం వంటివి చేస్తున్నారని అమరావతి మండలం కర్లపూడి శివారు లేమల్లెకు చెందిన సపావత్ రాము నాయక్ ఫిర్యాదు చేశారు.

మాజీ ఎమ్మెల్యేపై రైతుల ఫిర్యాదు

డొంకరోడ్డు మరమ్మతులను మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అడ్డుకుంటున్నారని రైతులు ఫిర్యాదు చేశారు. ఈ రోడ్డు ద్వారానే నూజెండ్ల మండలం ముతరాశపాలెం, తెల్లబాడు, కుమ్మరిపాలెం గ్రామాల రైతులు పొలాలకు వెళ్లడంతో పాటు గుంటూరు కర్నూలు రహదారిపైకి వెళ్లేందుకు అనువుగా ఉంటుందని చెప్పారు. రోడ్డు మరమ్మతులకు గురి కావడంతో రైతులు చందాలు వేసుకుని మరమ్మతులు చేయగా రోడ్డు వెంబడి పొలం ఉన్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అడ్డుకుంటున్నారని, దీనిపై విచారణ చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

బస్టాండ్ వినియోగంలోకి తేవాలి

మండల కేంద్రమైన కారంపూడి సెంటర్లో 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలని పోలెపోగు బాబు, షేక్ జానీ, మురళి తండా జానీబాష, బాబు విన్నవించారు. బస్టాండ్ వైపు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

కౌలురైతులకు భూ యజమానులు సహకరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఈపూరు

కౌలురైతులు గుర్తింపు కార్డులు పొందడానికి భూ యజమానులు సహకరించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. మండలంలోని కొచ్చర్లలో రైతు సేవా కేంద్రం వద్ద రాయితీ వరి విత్తనాలను ఎమ్మెల్యే సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ రైతు సుభిక్షమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పొలాలు బీడు భూములుగా ఉండకూడదని, కౌలు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. రైతు కూలీలు కౌలు రైతులుగా మారాల్సిన ఆవసరం ఉందన్నారు. నియోజకవర్గంలో 11,815 కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ లక్ష్యంగా కాగా ఇప్పటికే 5,320 మందికి అందించినట్లు చెప్పారు. రైతు సేవ కేంద్రం ద్వారా విత్తనాలతో పాటు నాణ్యమైన ఎరువులను అందిస్తామనిన్నారు. విత్తన నాణ్యతలో తేడాలేమైనా ఉంటే వ్యవసాయ శాఖ అధికారులు దృష్టికి తేవాలని, వాటిని అమ్మినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత వైసిపి పాలనలో పంటలకు మద్దతు ధర కల్పించలేదని, ధాన్యం డబ్బులు చెల్లించలేదని, రాయితీతో వ్యవసాయ యంత్ర పరికరాలు, బిందు సేద్య పరికరాలు పంట బీమా నగదు చెల్లించకుండా దగా చేశారని విమర్శించారు. ఎడిఎ రవిబాబు మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలో 2363 కౌలు రైతు కార్డులో గాను ఇప్పటివరకు 1107 కౌలు రైతు కార్డులు అందజేశామన్నారు. ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసే ప్రతి రైతు ఈ-క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

ఇదిలా ఉండగా గ్రామంలో జెడ్‌పి పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. దీని ఏర్పాటుతో లో వోల్టేజ్ సమస్య తీరిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైందని ఎమ్మెల్యేకు తెలుపగా వెంటనే మరమ్మతులు చేయించాలని ఎంపీడీవో ఏవి రంగనాయకులను ఆదేశించారు. జిల్లాస్థాయిలో మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ నళిని, ఏవో ఆర్.రామారావు, టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, బి.వెంకట కోటయ్య, టి.బాలయ్య, ఎ.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, కె.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వరి వంగడాల సంచులను రైతులకు అందజేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

క్విట్ ఇండియా అమరవీరుల సంస్మరణ సభలో మంత్రి నాదెండ్ల మనోహర్

పోలీసు కవాతుతో అమరవీరులకు నివాళి

అమరవీరుల స్థూపాలకు నివాళులర్పిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్ తదితరులు

ప్రజాశక్తి-తెనాలి

స్వాతంత్రోధ్యమంలో అశువులు బాసిన అమరులను స్మరించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. క్విట్ ఉధ్యమ అమరవీరుల సంస్మరణ సభ సోమవారం పురపాలక సంఘం ఆధ్వర్య ంలో తెనాలి రణరంగచౌక్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్స్‌తో ప్రభుత్వ వైద్యశాల నుంచి రణరంగ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ సారథ్యంలో పార్టీ కార్యాలయం నుంచి రణ రంగ చౌక్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల స్థూపాల వద్ద విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ రణరంగ చౌక్‌లోని అమరవీరుల స్థూపాల వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రోధ్యమంలో తెనాలి ప్రాంతం పాత్ర చరిత్రపుటల్లో లిఖించదగిందన్నారు. క్విట్ ఇండియా అంటూ గాంధీజి ఇచ్చిన పిలుపుతో ఉద్యమం ఎగసిపడిందని, ఎంతో ధైర్యంతో తెల్లదొరల నిరంకుశత్వాన్ని ఎదిరించి వారి తూటా లకు ఏగుడురు అమరులయ్యారని, స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ ఘటన మలుపుతిప్పిందన్నారు. అమరుల త్యాగాలు గొప్పవన్నారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, కమిషనర్ బి.శేషన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ వివిధ విభాగాల సిబ్బంది ఉన్నారు.

అమరవీరుల స్థూపాల వద్ద సాంస్కృతిక ప్రదర్శనల్లో విద్యార్థులు

అమరుల కుటుంబ సభ్యులు, వివిధ రంగాల ప్రముఖులకు సత్కారం

క్విట్ ఇండియా ఉధ్యమ అమరవీరుల సంస్మరణ సభ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులను సత్కరి ంచారు. అమరుల్లో ఒకరైన శిరిగిరి లింగం మేనల్లుడు ములుగు శివకమార్, గాలి రామకోటయ్య కుటుంబ సభ్యులు భుజంగరావు, రాఘవయ్యను సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు కన్నెగంటి సీతారామయ్యను, షేక్ అబ్దుల్ వహాబ్ మనుమరాలు షేక్ నూర్జహాన్‌ను, వివిధ రంగాల్లో ప్రముఖులైన ఎయిర్ ఫోర్స్ మీజీ ఉద్యోగి సున్నపురెడ్డి వీరాంజనేయులు, విద్యారంగానికి సంబందించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత వేజళ్ళ ఉమామహేశ్వర్, ఆర్మీ మాజీ ఉద్యోగి కట్టా వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, కౌన్సిలర్లు గుంటూరు కోటేశ్వరరావు, పేరం సంజీవరెడ్డి, జి.సాయిహరేరామ్, అసిస్టెంట్ కమిషనర్ అనూష, మున్సిపల్ హెల్తాఫీసర్ డాక్టర్ కె.హెలెన్‌నిర్మల, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఎల్‌ఎస్ సుబ్బారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, వివిద విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తితో మెలగండి : ఎమ్మెల్యే నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్వతంత్ర పోరాటంలో సమరయోధులు చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో యువత వివిధ రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ కోరారు. సోమవారం మధుర్ ఆర్ట్ స్కూల్ - గుంటూరు వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమర యోధుల పెన్సిల్ పొట్రెట్ చిత్ర కళా ప్రదర్శన పోటీలకు నసీర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నసిర్ మాట్లాడుతూ ఆధునిక డిజిటల్ ప్రపంచంలో చిత్రకళలకు ఆదరణ తగ్గిపోతుందని వాటిని ప్రోత్సహించి భావితరాలకు అందించాలని మధు ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర సమరయోధుల పెన్సిల్ పొట్రెట్ చిత్రకళ ప్రదర్శన పోటీలలో చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను అద్భుతంగా గీసి వారి ప్రతిభను చాటారన్నారు. కార్పొరేటర్ వై. అశోక్ మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్, ఏడుకొండలు, మధు ఆర్ట్స్ డైరెక్టర్ మధు, లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.



కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులకు విరాళాలు అందిస్తున్న విద్యార్థులు

వాయనాడ్ బాధితులకు ఎంవిఎస్ స్కూల్ విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-గుంటూరు :కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల కోసం ప్రొఫెసర్ యం.వి.ఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ పబ్లిక్ యు.పి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పుచ్చలపల్లి సుందరయ్య నగర్, స్వర్ణ భారతి నగర్ ప్రాంతాల్లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి 400 మందికి పైగా చనిపోయారని అన్నారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో సహాయం చేయాలని అన్నారు. సహాయ నిధి వసూలు చేయటానికి స్కూల్ విద్యార్థులు ముందుకు రావటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎల్.ఎస్.భారవి, స్కూల్ సిబ్బంది, సుందరయ్య నగర్ అభివద్ధి కమిటీ సభ్యులు షేక్.ఖాశిం షహీద్, ఆది నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తోట, అనంతబాబును బహిష్కరించగలరా? : డొక్కా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ సిఎం వైఎస్ జగన్‌కు అంబేద్కర్‌పై ఏమాత్రం గౌరవం ఉన్నా దళితులపై దాడి కేసులో కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, అనంతబాబును వెంటనే పార్టీ నుంచి బహిష్కరించి పదవుల నుంచి తొలగించాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం అరండల్ పేట లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాజకీయ నాయకుల చేతిలో అన్ని విధాల వంచనకు గురవుతున్న మహిళల ఘటనలను పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్మతి వనంలో శిలాఫలకాన్ని పగలగొట్టారని గుండెలు బాదుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ దళితుడికి శిరోమండనం చేయించిన తోట త్రిమూర్తులు, దళితుడ్ని చంపి మృత దేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుకు ఎమ్మెల్సీ పదవుల నుంచి వెంటనే తొలగించాలన్నారు. మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న దువ్వాడ శ్రీనివాస్‌ను తన పార్టీలో చేర్పించుకొని ఎమ్మెల్సీ పదవులు కట్టబెట్టడం, దళిత డ్రైవర్ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును వెనకేసుకొచ్చిన జగన్ కు దళితులపై ఎంత ప్రేమ ఉందో తేట తెల్లమవుతుందన్నారు. జగన్ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నందున వారి ని పార్టీ నుంచి బహిష్కరించి దళితుల పట్ల తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో మెరిసిన ఆచార్య నాగార్జున వర్సిటీ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

జాతీయస్థాయి యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది. గతంతో పోల్చుకుంటే తన సత్తాను మెరుగుపరచుకొని జాతీయ ర్యాంకుల్లో టాప్ 100లో నిలవడం గమనార్హం. నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ బోధన, పరిశోధన, ఇన్నోవేటివ్, క్రీడ, సాంస్కృతిక రంగాలలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకొని నేడు జాతీయస్థాయిలో నిలిచింది. దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ ఐ ఆర్ ఎఫ్-2024) ర్యాంకులు సోమవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఇందులో ఓవరాల్ యూనివర్సిటీ కేటగిరీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 97వ స్థానాన్ని కైవసం చేసుకుని మరొకసారి జాతీయస్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది. అలాగే యూనివర్సిటీల కేటగిరీలలో 59వ ర్యాంకును, స్టేట్ యూనివర్సిటీ కేటగిరీలలో 20 ర్యాంకును కైవసం చేసుకున్న యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకును పదిలపరుచుకుంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు, ఇన్చార్జి రెక్టార్ ప్రొఫెసర్ కె. రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్, ప్రొఫెసర్ జి. సింహాచలం లు హర్షం వ్యక్తం చేశారని ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. రవి తెలిపారు.

గిరిజన హక్కులను కాపాడుకుందాం

ప్రజాశక్తి-తాడేపల్లి

గిరిజన ఆదివాసీ హక్కులను కాపాడుకుందామని ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం ముందు ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్రం వచ్చిన 77 సంవత్సరాలు పూర్తయినా పాలకుల విధానాల వల్ల గిరిజనుల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు. గిరిజన భూములను అడవులను సైతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దారాదత్తం చేస్తుందని విమర్శించారు. మన అడవి మన భూమిని కాపాడుకోవడానికి ఆదివాసీలు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఉయ్యాల రామకోటేశ్వరరావు, కళ్యాణి, యు.శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వర్లు, కుమాం స్వామి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న సాంబిరెడ్డి

నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలి

ప్రజాశక్తి-తెనాలి

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి అధికారులను కోరారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వివిధ సమస్యలపై 12 అర్జీలు దాఖలయ్యాయి. వాటిలో ప్రధానంగా రైతు సమస్యలపై ములకా శివసాంబిరెడ్డి అర్జీ సమర్పించారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతుల్ని ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించాలని కోరారు. అలాగే రెవిన్యూ శాఖకు సంబందించి ఆరు, మున్సిపాలిటీకి సంబందించి రెండు, డివిజినల్ పంచాయతి అధికారి పరిధిలో మూడు, పోలీసు శాఖకు సంబందించి ఒక అర్జీ దాఖలైంది. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖలకు పంపనున్నట్లు సూపరింటెండెంట్ చెప్పారు. పిజిఆర్ఎస్‌లో వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని అంజిరెడ్డికాలనీ ఎంపియుపి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్థానికులు ఇరికె బాబు నోటుపుస్తకాలు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనురాధ, ఉపాధ్యాయులు వి.రాజు, నాగరత్నం పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు రామ్మోహన్‌రెడ్డి కన్నుమూత

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కళ్లం రామ్మోహన్‌రెడ్డి (55) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. రామ్మోహన్‌రెడ్డి పెనుమాక మాజీ సర్పంచ్ కళ్లం వెంకటరెడ్డికి కుమారుడు. రామ్మోహన్‌రెడ్డి గతంలో పెనుమాక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)కి రెండు పర్యాయాలు అధ్యక్షులుగా పని చేశారు. మరో సారి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. రామ్మోహన్‌రెడ్డికి పెను మాక గ్రామానికి పది సంవత్సరాలు పాటు సర్పంచ్‌గా పని చేసిన కళ్లం పానకాలరెడ్డి బాబాయ్ అవుతారు. రామ్మోహన్ రెడ్డి భౌతికకాయానికి సిపిఎం నాయకులు జొన్నా శివశంకం రావు, ఎం రవి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, తెలుగు రైతు జిల్లా నాయకులు కళ్లం రాజశేఖరరెడ్డి, ఉండవల్లి సిపిఎం నాయకులు ఈమని రామారావు, ఎస్‌కె పీరూసాహెబ్, ఎస్‌కె ఖాదర్‌బాబా, వీరాస్వామి, కె.ఈశ్వరరెడ్డి, సిపిఐ నాయకులు కళ్లం శ్రీనివాసరెడ్డి తదితరులు నివాళులర్పించారు. మంగళవారం ఉదయం పది గంటలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సిపిఐ నాయకులు శివ సత్యనారాయణ మృతి

ప్రజాశక్తి - మంగళగిరి

సిపిఐ సీనియర్ నాయకులు పెనుమల్లి శివ సత్యనారాయణ ఆదివారం రాత్రి మృతి చెందారు. మంగళగిరి పట్టణంలోని కొప్పురావు కాలనీకి చెందిన పెనుమల్లి శివ సత్యనారాయణ తిరుపతి వెళ్లి గత రాత్రి గుండెపోటు రావడం వల్ల మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సోమవారం మంగళగిరిలో సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, గజవల్లి వెంకటకష్ణ, దొడ్డి ఈశ్వరరావు, తుమ్మ ఆంజనేయులు, గంజి వెంకయ్య, బొడ్డు ఉమామహేశ్వరరావు, నందం సుబ్రహ్మణ్యం, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ తదితరులు నివాళులర్పించారు.

సంతకాలు సేకరిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

రేపల్లె-సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు పెదకూరపాడులో హాల్ట్ కల్పించండి

ప్రజాశక్తి-అమరావతి

రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె శరచ్చంద్ర జ్యోతి శ్రీ , జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. సోమవారం వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలంలోని అత్తలూరు, లింగాపురం, అమరావతి లో ఉద్యమంలా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సామాన్య ప్రజలు, వ్యాపారులు, కార్మికులు, కర్షకులు, ప్రైవేటు ఉద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల దాకా పెద్ద ఎత్తున ఈ విషయమై స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె-సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో గతంలో హాల్టు ఉండేదని గుర్తుచేశారు. ఆ ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో తిరిగి హాల్ట్ కల్పించాలని,పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను కూడా పెదకూరపాడులో ఆపాలని కోరారు. కార్యక్రమంలో బొగ్గు బాబు, కొమ్మాలపాటి శ్రీధర్, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య పరిరక్షణపై విద్యార్థులకు నేడు పోటీలు

ప్రజాశక్తి-మాచర్ల

జీవవైవిధ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వారికి డిబెట్, వక్తృత్వ, లఘు చిత్ర పోటీలను స్థానిక జడ్‌పి బాలుర హైస్కూల్‌లో మంగళవారం నిర్వ హిస్తున్నట్లు విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ స్థాయిలో జీవ వైవిధ్య పరిరక్షణలో విద్యార్థుల పాత్రపై పోటీలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనాలని జిల్లా సమన్వయకర్త షేక్ ఆయేషాసుల్తానా కోరారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఉద్యోగులకు, కొత్తగా వచ్చే సిబ్బందికి పెదకూరపాడు ఎంపీడీవోగా పనిచేసిన మల్లేశ్వరి ఆదర్శనీయమని ఈవోపీఆర్డి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎంపీడీవో బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆమెను మండల పరిషత్తు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో వేగవంతం, నిజాయితీగా ఉండే వ్యక్తి మల్లేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు పాల్గొన్నారు.

లైబ్రేరియన్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ పంచసూత్ర స్థాపకుడు పద్మశ్రీ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి గ్రంథాలయ నిర్వాహకులు గంటా శ్రీనివాసరావు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కల్పించండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హెచ్ఐవి పై రూపొందించబడిన వాల్‌పోస్టర్లను నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. ఎయిడ్స్‌పై సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఎన్ఎసిఒ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 12 నుండి అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రెండు నెలలు పాటు 'మీకు తెలుసా' రాష్ట్ర స్థాయి పర్యటన జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇతర లైన్ డిపార్ట్మెంట్ల సమక్షంలో ఈ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు నెలల పాటు 8 రకాల అంశాలపై అవగాహన కార్యక్రమాలను జిల్లాలో ఉన్న ఎన్జీవోలు, హెచ్ఐవిపై పని చేసే సిబ్బంది సహకారంతో నిర్వహించనున్నట్లు చెప్పారు. హెచ్ఐవి , ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి రక్త పరీక్షలు చేసు కునేలా ముందుకు రావడం జరుగుతుందని అన్నారు. హెచ్ఐవి బాధితుల పట్ల ఉన్న చిన్న చూపు, వివక్షతను హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జెసి, డిఆర్ఒ తదితరులు

2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 మొదలైన వాటిపై అవగాహన కల్పించడం ద్వారా వారిపై వివక్షను తగ్గించి వారి జీవిత కాలాన్ని పొడిగించడానికి కృషి చేయొచ్చని సూచించారు. రాష్ట్ర స్థాయి పర్యటన నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు , ర్యాలీలు, హెల్త్ క్యాంపు ల ద్వారా లైన్ డిపార్ట్మెంట్ల సహాయంతో గ్రామాల్లో అర్బన్ ఏరియాలలో కళాశాలల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరె, డిఆర్ఒ వినాయకం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. రవి ,డిఎల్ఎటిఒ మురళి, స్థానిక టీఐ ఎన్జిఒ హాండ్స్ ఆఫ్ కంపాషన్ పీడీ ఆనంద్ బెంజిమన్, టిఐ ప్రోగ్రామ్ మేనేజర్ ఉదయరాజు పాల్గొన్నారు.

విద్యా రంగంలో కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా

ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

నూతన జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

నూతన జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించి అశాస్త్రీయ అంశాలు మూఢనమ్మకాలను పెంచే సిలబస్, చరిత్రను వక్రీకరించే అంశాలను తొలగించాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నరసరావుపేట లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద ఎస్.టి.ఎఫ్.ఐ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో ఫెడరలిజం స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ కేంద్రం పెత్తనం చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం పేరిట విద్యారంగం కార్పొరేటీకరణ వైపు నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే జరిగితే బడుగు బలహీన వర్గాలకు విద్య అందని పరిస్థితి భవిష్యత్తులో దాపురించే ప్రమాదం పొంచి ఉందన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా భావ సారూప్యత కలిగిన అనేక

యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

రాష్ట్రాల్లోని ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 2000 సంవత్సరంలో ఆగస్టు 12 ప్రారంభించిన అప్పటి నుండి జాతీయ స్థాయిలో అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా సహాధ్యక్షులు ఎం మోహనరావు, నరసరావుపేట ప్రాంతీయ శాఖల బాధ్యులు ఓ కోటేశ్వరరావు, వై శ్రీనివాసరావు, పి. సత్యానంద్, రవి, మూర్తి, గొడుగు ఆంజనేయులు పాల్గొన్నారు.

చిరుమామిళ్ళలో కేంద్ర అధికారుల బృందం పర్యటన

ప్రజాశక్తి-నాదెండ్ల

కేంద్రం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారి సొలొమోన్ ఆరోకీయా రాజ్ మండ లంలోని ఆదర్శ గ్రామం చిరుమామిళ్ళలో సోమవారం పర్యటించారు. జలశక్తి అభియాన్ కింద జలజీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి పనులను సొలొమోన్ ఆరోకీయా రాజ్ సారథ్యంలోని కేంద్ర స్థాయి అధికారుల బృందం పరిశీలించింది. ఇందులో భాగంగా లింగారావుపాలెం రోడ్డులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు (తాగునీటి చెరువు) వద్దకు చేరుకుని జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనులపై ఆరా తీశారు. చెరువు రక్షణ కోసం ఇనుప కంచె ఏర్పాటు చేసినట్లు అధికారులు వారికి తెలిపారు. చెరువు విస్తీర్ణం, పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం, గ్రామం లో ఉన్న మొత్తం జనాభా వివరాలు అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో మైక్రో ఫిల్టర్, ఫిల్టర్ ఫ్లాట్‌ఫారం, హెడ్ వర్క్స్ దగ్గర పుంపు సెట్లు వంటివి ఈ పథకం కింద చేపట్టి వాటిని పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. అనంతరం ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్న ప్రాంగణంలో అధికారుల బృందం మొక్కలు నాటింది. స్థానిక గ్రామ సచివాలయంలో గ్రామ తాగునీటి పారిశుధ్య కమిటీ సభ్యులు, గ్రామస్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యుల చేత నీటి నాణ్యత పరీక్షలు చేయించారు. కేంద్ర భూగర్భ,జల వనరుల శాఖ ఉన్నతాధికారి మాధవ్, జలజీవన్ మిషన్ జిల్లా అధికారి, ఆర్‌డబ్ల్యుఎస్ సూపరిండెంట్ ఇంజినీర్ కిరణ్ కుమార్, సురేష్, డ్వామా పిడిజోసఫ్ కుమార్, డీఈ ఏడుకొండలు, ఎంపిడిఒ షేక్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఈపూరు

ఈనెల 14న మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏవి రంగనాయకులు సోమవారం తెలిపారు. సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయన కోరారు.

అర్జీదారితో మాట్లాడుతున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు

మళ్లీ అవే ఫిర్యాదులు రాకుండా చూడాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పోలీసు సిబ్బందికి ఎస్పీ ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అర్జీదారుల ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, మళ్ళీ అవే ఫిర్యాదులు రాకుండా చూడాలని పోలీసు సిబ్బందిని పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ దారుల నుండి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు.

వివాహేతర సంబంధం ఉన్న హెడ్ కానిస్టేబుల్ పై భార్య ఫిర్యాదు

శావల్యాపురం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న తన భర్త, హెడ్ కానిస్టేబుల్ నిర్గుణబాబుపై అతని భార్య శివ నాగమల్లేశ్వరి ఫిర్యాదు చేశారు. తన భర్తతో వివాహేతర సంబంధం పెటుకున్న సత్తెనపల్లికి చెందిన మహిళకు రూ.30 లక్షలతో ఇళ్లు, బంగారం సమకూర్చా డని సదరు తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న తనను చంపేస్తానని బహిరంగంగా బెదిరిస్తుందని ఫిర్యాదు చేశారు. భర్తకు కౌన్సెలింగ్ నిర్వ హించి తన వద్దకు చేర్చాలని, మహిళపై చర్యలు తీసు కోవా లని ఫిర్యాదు చేశారు.2010 లో పెద్దల సమక్షంలో తాము వివాహం చేసు కున్నామని, తమకు ముగ్గురు సంతానం ఉండగా, వారిలో ఒక కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడని తెలిపారు.

పొలం ఆక్రమించి బెదిరింపులు

కొన్నేళ్ల క్రితం ఉప్పలపాడు గ్రామం వద్ద కొనుగోలు చేసిన 2 ఎకరాల పొలం ప్రక్కన జగనన్న కాలనీ ఏర్పాటు కావడం ధర పెరగడం తాను స్థానికంగా లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని నకిలీ పత్రాలు సృష్టించి వైసిపి నాయకులు బండి వెంకటేశ్వర రెడ్డి, జి నరసింహారెడ్డి దౌర్జన్యం చేస్తున్నారని పట్టణ సమీపంలోని లింగంగుంట్లకి చెందిన చంద్ర సూర్య నారాయణ చౌదరి ఫిర్యాదు చేశారు. దీనిపై ఇప్పటికే రూరల్ పోలీస్ స్టేషన్లో అనేకమార్లు ఫిర్యాదు చేశానని ఈ నేపథ్యంలో వారు తనపై దాడికి యత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

నలుగురు ఆడపిల్లలని భర్త వదిలేశాడు

తమకు నలుగురు ఆడ సంతానం అని చెప్పి, నడికుడికి చెందిన తన భర్త బాల మీరావలి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనను వదిలేశాడని పిడుగురాళ్లగా చెందిన నాసర్ బి ఫిర్యాదు చేశారు. కొన్నాళ్లు అదనపు కట్నం కోసం వేధిం పులకు పాల్పడ్డాడని దీనిపై పిడుగురాళ్ల, దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని తెలిపారు.

గొర్రెల అపహరణ అనుమానితులపై కేసు పెట్టిన చర్యల్లేవు

ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు తమ గొర్రెలను అపహరించారని, అను మానితులపై కేసు పెట్టిన నమోదు చేయకుండా వారిని విచారించకుండా ఈపూరు పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఈపూరు మండలం ఆరేపల్లికి చెందిన చిట్టేటి సుజాత ఫిర్యాదు చేశారు. తమకు ఉన్న 24 గొర్రెలపై వచ్చిన ఆదాయంతోనే తమ కుటుంబాన్ని పోషించుకుంటుండగా, కొన్ని అపహరణకు గురయ్యాని చెప్పారు.

మరమ్మతుకు నోచుకోని ఆర్‌టిసి బస్టాండ్

బస్టాండులో వర్షపునీటి దృశ్యం

పెచ్చులూడుతున్న సీలింగ్‌దృశ్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రజల సౌకర్యార్థం బస్సు ప్రయాణాలను సులభతరం చేయడానికి ఏర్పాటు చేసిన తుళ్ళూరు ఆర్‌టిసి బస్టాండు ప్రస్తుతం మరమ్మతులకు గురయ్యింది. దాని పర్యవేక్షణ బాధ్యతలు చూడకపోవడంతో ప్రజలకు అసౌకర్యంగా మారింది. తుళ్ళూరు ఆర్‌టిసి బస్టాండును 1977లో నిర్మించారు. అప్పటి రవాణా శాఖ మంత్రి చేబ్రోలు హనుమయ్య బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 1981లో రవాణా శాఖ మంత్రి కొణిజేటి రోశయ్య బస్టాండ్‌ను ప్రారంభించారు. గతంలో ప్రజలకు ప్రయాణ సౌకర్యం అందించే ముఖ్యమైన కేంద్రంగా ఉండేది. కానీ, కొన్ని సంవత్సరాలుగా నిర్వహణ లోపం, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో దశాబ్దాలుగా మరమ్మతులు లేనిదిగా మారింది. బస్టాండు సమీపంలోని మారుమూల ప్రాంతాలలో నివసించే ప్రజలు, ఇక్కడి నుండి తమ రోజువారీ పనుల కోసం సమీప నగరాలకు ప్రయాణం చేసేవారు. కానీ క్రమంగా ఈ బస్టాండు దుస్థితికి చేరింది. మొదట, ఫలితం లేని నిర్వహణతో కాస్త పాడై, తరువాత పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. పైగా, కొన్ని ప్రాంతాల్లో, బస్టాండు చుట్టూ భవనాలు పాడై, రోడ్లపై చిప్పలుగా మారి, ప్రజలకు సులభంగా చేరడం కష్టమైంది.రాజధాని ప్రాంతమైన తుళ్ళూరు ఆర్‌టిసి బస్టాండులో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారు. సరైన కుర్చీలు లేక నిలబడే పరిస్థితి నెకొంది. నిర్వహణ లేక బస్టాండుపైకప్పు పెచ్చులు రాలుతున్నాయి. దీంతో వర్షం వస్తే తడిచే పరిస్థితి. అంతగాక మరుగుదొడ్ల సౌకర్యం లేదని ప్రయాణీకులు మండిపడుతున్నారు.

అమరావతి, విజయవాడ, గుంటూరుకు తుళ్లూరు బస్టాండ్ నుంచి బస్సుల రాకపోకలు సాగుతుంటాయి. సచివాలయం, హైకోర్టుకు వెళ్లే బస్సులు కూడా బస్టాండ్‌కు వస్తుంటాయి. నిర్వహణ కష్టంగా ఉందంటూ మంగళగిరికి చాలా కాలం క్రితమే బస్ సర్వీసులను నిలిపివేశారు. స్థానిక లైబ్రరీ సెంటర్ వద్ద బస్సుల కోసం నిలబడుతున్నారే తప్ప బస్టాండ్ వైపు చూడకపోవడం శోచనీయం. దీంతో ప్రయాణీకులు లేక బస్టాండ్ వెలవెల బోతోంది. బస్టాండ్ ఉన్నా లేనట్లేనని ప్రయాణీకులు పెదవి విరుస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బస్టాండ్ అభివద్ధిపై దృష్టి సారించాలి.

పాత రేషన్ పంపిణీ అమలుపై హర్షం

ప్రజాశక్తి - తెనాలిరూరల్

గత ప్రభుత్వ హయాంలో రేషన్ డీలర్లు ఎదుర్కొన్న సమస్యలపై స్పందిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల పట్టణ చౌక ధరల దుకాణాలు యజమానులు సంతోషం వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల సమాఖ్య దివి లీల మాధవరావు ఆదేశాలతో సోమవారం పట్టణ రేషన్ డీలర్లు సమావేశమై కొత్తపేట తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టౌన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకూ ఎండియుల ద్వారా సరఫరా చేస్తున్న రేషన్ పంపిణీ విధానానికి స్వస్తి పలకడం పట్ల పట్టణ రేషన్ డీలర్ల సంఘం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎనిమిది పర్యాయాలు అవార్డులు అందుకున్న రేషన్ పంపిణీ వ్యవస్థ గత ప్రభుత్వ పాలనలో తప్పులతడకగా మారిందన్నారు. ఎండియు విధానానికి స్వస్తి పలుకుతూ పాత పద్ధతి ద్వారా రేషన్ పంపిణీ విధానాన్ని పున్ణప్రారంభం చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో బిఎన్ మల్లీశ్వరి, ఎ రామారావు, సిహెచ్ నాగరాజు, పి హరి, ఈ శివప్రసాద్, పి హనుమంతరావు, ఎం మధుసూదనరావు పాల్గున్నారు.

ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కెఎల్‌యులో ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ర్యాగింగ్ వద్దు. స్నేహమే మంచిది అంటూ కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో సోమవారం వ్యాల్యూ ఎడ్యుకేషన్ సెల్, ఉమెన్ ఎంపోర్ మెంట్ సెల్, విద్యార్థి సంక్షేమ విభాగాల అద్వర్యంలో విద్యార్థినీ, విద్యార్ధులు భారీ ర్యాలీ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రోవైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్ మాట్లాడారు. ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని తెలిపారు. వర్శిటీ ప్రాంగణంలో సీనియర్ విద్యార్ధులు జూనియర్లకు ఒక గైడ్, సోదరుల్లా మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ 42ఏళ్ల చరిత్ర కలిగిన కెఎల్‌యులో ర్యాగింగ్ అనేది తెలియకుండా విద్యార్ధులు స్నేహపూర్వకమైన వాతావరణంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నూతనంగా వర్శిటీలో చేరిన విద్యార్థినీ, విద్యార్ధులు ఈ విషయాలను అవగాహన చేసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్మించడంలో యూనివర్శిటీ క్యాంపస్ కీలకమని చెప్పారు. ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా ఉన్న కెఎల్‌యులో అనేక మంది విద్యార్థినీ, విద్యార్ధులు తమ విద్యాభ్యాసం పూర్తి అయ్యేలోపు అత్యున్నతమైన స్థాయిలలో ఉద్యోగాలు సాధించుకున్నారని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ర్యాగింగ్ అనేది లేకుండా ఉండేందుకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్ర వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఎఫ్ ఇడి ప్రిన్సిపల్ డాక్టర్ కష్ణారెడ్డి, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, విద్యార్థి సంక్షేమ విభాగ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.రూత్ రమ్య, డాక్టర్ శ్రీధర్, కార్యక్రమ కో ఆర్డినేటర్, సైకాలజిస్ట్ విజయరత్నం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

28 నాటికి స్కావెంజర్స్ రీసర్వే పూర్తి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి -గుంటూరు

జిల్లాలో మాన్యూవల్ స్కావెంజర్ రీసర్వే నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ నుండి కలెక్టర్ నాగలక్ష్మీ, జేసీ ఎ.భార్గవ్‌తేజ, అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్‌తో కలసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుపై సబ్‌కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, హౌసింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ ఆఫ్ మాన్యువల్ స్కావెంజర్స్ (ఎంఎస్) యాక్టు పకడ్బందీగా అమలులో భాగంగా దేశవ్యాప్తంగా మాన్యూవల్ స్కావెంజర్స్‌పై రీసర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎంఎస్ యాక్టు పర్యవేక్షణకు జిల్లా, డివిజన్ స్థాయిలోను ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీలు, పట్టణాల్లో వార్డు ఎమినిటీ సెక్రటరీలు సర్వే చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. ఆగష్టు 28 నాటికి క్షేత్ర స్థాయిలో సర్వే పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు, పీఎం విశ్వకర్మ పథకం ధరఖాస్తుల వెరిఫికేషన్, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఇళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలో 22ఏ జాబితా నుంచి తొలగించి, ఫ్రీ హెూల్డ్ భూముల రికార్డులను ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం వెరిఫై చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటి వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించాలన్నారు. రెవెన్యూ సదస్సులు ఆగష్టు 16 నుంచి సెప్టెంబరు 30 వరకు అన్ని గ్రామాల్లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ పెద్ది రోజా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని మెడల్‌గా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా నూతన భవనాన్ని నిర్మించాలని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు కోరారు. సోమవారం ఉండవల్లి మంత్రి నారా లోకేష్ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత పది సంవత్సరాలుగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి కనీస వసతులు లేక సరైన సిబ్బంది, భవనం శిథిలావస్థలో ఉందని విన్నవించారు. ప్రస్తుతం మంగళగిరి తాడేపల్లి జనాభా దృష్ట్యా, ప్రజల ఆరోగ్య అవసరాల కొరకు ఇప్పుడున్న ఆసుపత్రిని కూల్చివేసి, నూతన భవన్ నిర్మించి, వంద పడకల ఆసుత్రిగా తీర్చిదిద్దాలని మంత్రిని కోరారు. దీంతో ఆయన స్పందించి ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు మోడల్ ఆసుపత్రిగా చేస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ మాజేటి వంశీకష్ణ, చైర్మన్ డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, కోకన్వీనర్ నన్నపనేని నాగేశ్వరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు వి.వెంకటేశ్వరరావు, సిందే బాలకృష్ణ, దామర్ల నాగమణి, చిన్ని తిరుపతయ్య, కె.సుందరయ్య, ఎం.నాగేశ్వరావు, రాజేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి - పొన్నూరు

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని పొన్నూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు మూడురోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. దీనికి ఎంపిపి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు ఇన్‌ఛార్జి ఎంపిడిఓ నారాయణరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీల ఆదాయ, వ్యయాలు, పారిశుధ్య నిర్వహణ, లైటింగ్, తాగునీటి నిర్వహణ, సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్(ఎస్ డబ్ల్యూ పిసి) షెడ్యూల్ నిర్వహణ అనే అంశాలపై పంచాయతీ గ్రామ కార్యదర్శులు, సర్పంచులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం మండల ఇఓ పిఆర్ అండ్ ఆర్‌డి వివిడివో ప్రసాద్‌బాబు మాట్లాడారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

హైలెవెల్ ఛానల్‌కు నీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

హైలెవెల్ ఛానల్ కింద తమ పొలాలకు మూడురోజులుగా నీరందడం లేదని పెనుమూలిగ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన జలవనరులశాఖ డిఈఎన్ కెవి.ప్రసాద్, ఇఇ మల్లికార్జున రావు క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. కాలువకు నీరు విడుదల చేస్తున్నప్పటికీ కంఠంరాజు కొండూరు గ్రామ పరిధిలోని 3000 ఎకరాల చేళ్లకు నీరు అందించేందుకు అడ్డంకులు వేయడంతో దిగువ భాగాన ఉన్న దాదాపు మరో 23వేల ఎకరాల భూములకు నీటిపారుదల నిలిచిపోయింది..దీంతో అధికారులు కంఠమరాజు కొండూరు గ్రామం వద్ద ఉన్న అడ్డంకులను తొలగించి క్రిందికి నీటిని విడుదల చేశారు.

దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

పల్నాడుకు ఎరువులు కేటాయించండి : ఎంపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయాదారితమైన పల్నాడులో సాగుకు ఇబ్బంది లేకుండా ఎరువులు అందించాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు తెలిపారు. ఈమేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి నీరజ శ్రీకష్ణదేవరాయలు లేఖరాశారు. 2500 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి సరఫరా చేయాలన్నారు. మరో 15 రోజుల తర్వాత వరి, మిర్చి వంటి పంట సాగుకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. ఈ పంటల సాగుకు డిఏపి ఎరువులు 2500 మెట్రిక్ టన్నులు మేర అవసరం ఉందని, కావున పల్నాడు జిల్లాకు ఎరువుల శాఖ నుండి కేటాయింపులు ఇవ్వాలన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో సెక్రెటరీ, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు

కర్రసాములో కెఎల్‌పి విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు

కర్రసాము పోటీల్లో డాక్టర్ కెఎల్‌పి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. ఈనెల 11న గుంటూరు బి.ఆర్ స్టేడియంలో సిలంబం స్టిక్ ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన పోటీలలో తమ స్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారన్నారు. అండర్ 17 విభాగంలో ఆర్.డార్విన్ బంగారు పతకం, అండర్ 14 విభాగంలో సిహెచ్.చైతన్య, డి.చినసూర్య, పి.అస్మా, కె.సాయిసహస్ర, యం.మోక్షిత్, అనుదీప్, రిత్విక్ సంజయ్, తేజశ్వర్, మనోహర్, రేవంత్, సాత్విక్, పాల్‌చైతన్య బంగారు పతకం సాధించారన్నారు. డబుల్ స్టిక్ ఫైటింగ్ పోటీలో అండర్ 14 విభాగంలో రేవంత్ బంగారు పతకం, అండర్ 11 విభాగంలో వసంత్ బంగారు పతకాలు సాధించారన్నారు. అంతే కాకుండా వీరంతా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరీ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, తదితరులు విద్యార్థులను అభినందించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కళ్లం కాలేజీలో డ్రగ్స్ రహిత ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ యం.ఉమాశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పొగాకు, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉపాధి కల్పన అధికారి పి.ఎల్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ దోరశిల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

సెయింట్ ఆన్స్‌లో మత్తుపదార్థాలపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక గోరంట్ల లోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో నషా ముక్తభారత్ అభియాన్‌లో భాగంగా మత్తుపదార్థల అనర్థాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ టి.సంధ్య మాట్లాడుతూ సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మాదకద్రవ్యాలు ఏ రూపంలో ఉన్నా సహించకూడదు అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి.బాలశౌరెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ సుస్మిత అధ్యాపకులు డి.సైమన్, ప్రమీలారాణి, సంధ్య పాల్గొన్నారు.

ర్యాగింగ్ వ్యతిరేక ర్యాలీ.. : సెయింట్ ఆన్స్ మహిళా కాలేజిలో ర్యాగింగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెవ.సి.సంధ్య మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఒకరికి ఒకరు స్నేహంగా, ఆదర్శంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్.షారూన్‌రోజ్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కన్వీనర్ జె.ప్రమీలారాణి పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిన్న ప్రిన్సిపాల్

మున్సిపల్ హైస్కూలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పట్టాభిపురం మున్సిపల్ హైస్కూల్‌ను డిఇఒ పి.శైలజ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞనను విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ బాల్యం నుంచే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, గుట్కా, పాన్ పరాగ్, ఇతర మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని చెప్పారు. వాటి వల్ల క్యాన్సర్ బారిన పడతారన్నారు. కావున వాటికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడానికే గ్రీవెన్స్

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 148 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు : ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జేసీ భార్గవ్‌తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, ఎం.గంగరాజు, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి.శ్రీఖర్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిహరనాథ్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 148 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో హౌసింగ్, డిఎంహెచ్ఓ, డిఇఒ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ భార్గవ్‌తేజ

తమకు కేటాయించిన క్వారీలో అక్రమ మైనింగ్ ఆపాలి

తమకు అనుమతి ఇచ్చిన క్వారీలో వేరొకరు అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని ది పేరేచర్ల తెల్లక్వారీ వడ్డెర క్వారీ వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ సహకార సంఘం లిమిటెడ్ వారు గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. 2020లో తాము క్వారీ కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. కోర్టు కూడా తమకు 2023 సెప్టెంబర్ 28వ తేదీన ఎల్‌సిసి 5కి ఆర్డరు ఇచ్చారన్నారు. ఎల్‌యుఐ మైనింగ్ ప్లాన్ కూడా ఇచ్చారన్నారు. కానీ ఈ ఏడాది జూన్ 6న అగ్రిమెంట్ ఏమీ చేయొద్దని మైనింగ్ వారు ఆర్డర్ ఇచ్చారన్నారు.దీంతో క్వారీపై ఆధారపడిన వంద కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. మాకు వచ్చిన గ్రాంట్‌ను పివిఆర్ వారు అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని, ఐదు ఎకరాలకు గాను దాదాపు ఒక ఎకరం అక్రమంగా మైనింగ్ చేశారన్నారు.

ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చెప్పినా లెక్కచేయకుండా మైనింగ్ చేస్తున్నారన్నారు. కావున తమకు మంజూరైన గ్రాంట్ ప్రకారం క్వారీ తమకు కేటాయించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సహకార సంఘం అధ్యక్షులు బత్తుల సంజీవరరావు, సెక్రెటరీ వల్లెపు శ్రీను తదితరులున్నారు.

ఉద్యోగానికి రూ.3 లక్షల లంచం అడుగుతున్నారు

పొన్నూరు మున్సిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తూ తన కుమారుడు చనిపోయాడని, ఆ ఉద్యోగం తనకు కేటాయించాలని దరఖాస్తు చేసుకోగా అధికారులు రూ.3 లక్షల లంచం అడుగుతున్నారని, తనకు న్యాయం చేయాలని పొన్నూరుకు చెందిన నిమ్మకాయల పోలమ్మ అర్జీ అందచేశారు. తన భర్త చనిపోవటంతో ఆ ఉద్యోగం కుమారుడు నిమ్మకాయల చిన్న అప్పారావుకు ఇచ్చారని, అయితే అనారోగ్యంతో తన కుమారుడు 2021లో చని పోయాడని తెలిపారు. సదరు ఉద్యోగం తనకు ఇవ్వాలని దరఖాస్తు చేసు కోగా మున్సిపాలిటీలో ఎఫ్-1గా పనిచేస్తున్న గాయత్రి రూ.3 లక్షలు లంచం అడుగుతున్నట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాలని పోలమ్మ కోరారు.

నియోజకవర్గ స్థాయిలో ప్రజాసమస్యల పరిష్కార వేదికలు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారక వేదికను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఎస్ .నాగలక్ష్మి స్పష్టం చేశారు. కలెక్టర్, ఎస్పీ అందుబాటులో లేకున్నా ప్రతి గురువారం గుంటూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో జేసి, అడిషనల్ ఎస్పీ, పాల్గొంటారని తెలిపారు. మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి ఉన్న అంజుమన్ ఈద్గా మహల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోగుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్. నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ . సతీష్ కుమార్ , మంగళగిరి కమిషనర్, ఆలిమ్ భాష , పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా రెవెన్యూ, పెన్షన్ సమస్య పై నే స్థానికులు వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. స్థానిక సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. దూర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందు లేకుండా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 122 అర్జీలు స్వీకరించామని, త్వరలో పరిష్కరిస్తామని వారు తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సత్య సాయి జిల్లా ధర్మవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడిగా పనిచేసి రైల్వే ప్రమాదంలో చేయి కాలు పోగొట్టుకున్న కాటి శ్రీనివాస్ తమ కుటుంబాన్ని ఆదుకోవాలంటూ భార్య పిల్లలతో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయి ంచారు. కుటుంబం గడవడానికి తన భార్య పనిచేస్తుందని, ప్రస్తుతం ఆమెకు కూడా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుందని తెలిపారు. గతంలో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లో తమ సమస్య పరిష్కరించాలని కోరేందుకు వచ్చినట్లు తెలియజేశారు. మంగళగిరి నగరంలో ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా గౌతమ బుద్ధ రోడ్డు,నిడమర్రు రోడ్డు లలో స్పీడ్ బ్రేకర్లు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ బత్తుల సాంబశివరావు వినతి పత్రం ఇచ్చారు.

మంగళగిరి గ్రీవెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎస్ .నాగలక్ష్మి

జిఎంసి గ్రీవెన్స్‌కు 36 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

సమస్యల పరిష్కారం కోసం ప్రజలు గ్రీవెన్స్‌లో ఇస్తున్న ఆర్జీల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని చూపాలని గుంటూరు నగర కమిషనర్ ఎస్.హరికష్ణ అన్నారు. సోమవారం జిఎంసికౌన్సిల్ హాల్లో గ్రీవెన్స్ ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత విభాగాల అధికారులకు అందించి పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 36 ఫిర్యాదులు అందగా వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 6, ఎడ్యుకేషన్ విభాగం 1, అకౌంట్స్ విభాగంకి సంబందించి 3 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకటలక్ష్మీ, ఎస్ఈ శ్యాం సుందర్, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ప్రసాద్, ఉపాసెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

20న నులిపురుగుల నివారణ కార్యక్రమం

జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్‌తేజ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఆగస్టు 20వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన (నివారణ) కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అన్నారు. కలెక్టరేట్‌లో జాతీయ నులిపురుల నిర్మూలన కార్యక్రమంపై ఆయన సమీక్షా నిర్వహించారు. నులిపురుగుల వలన పిల్లలలో రక్త హీనత, పోషకాలలోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని వాటి నివారణకు ఆల్బెండ జోల్ మాత్రలు వేయాలన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో, కాలేజిల్లోని 1-19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు అందిరికీ మాత్రలు అందించాలన్నారు.